

కరీంనగర్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్

# కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు రాదు

- సంక్షేమ పథకాలు అందవు
- అభివృద్ధిని అడ్డుకుంటున్న బీజేపీ
- కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల

కరీంనగర్ కార్పొరేషన్, నవంబర్ 15 : కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలను నమ్మి వారిని గెలిపిస్తే తెలంగాణలో ఇప్పుడు వస్తున్న 24 గంటల కరెంటు రాకుండా పోతుందని కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. బుధవారం సాయంత్రం ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలోని 6, 7, 30వ డివిజన్లలో ప్రచారం చేయగా, మహిళలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి మంత్రికి బోనాలు, డప్పు చప్పుళ్లతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా గంగుల మాట్లాడుతూ ఇటీవల కర్ణాటక ఎన్నికల్లో ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఐదు నెలలకే చేతులు ఎత్తివేసిందని విమర్శించారు. కరీంనగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే 32 భూ కేసులు ఉన్న వ్యక్తికి టికెట్ అమ్ముకున్నదని దుయ్యబట్టారు. అలాంటి వ్యక్తిని గెలిపించుకుంటే ప్రజల భూములు మిగలవని, ఎన్ని కేసులు నమోదవుతాయో ఆలోచించాలని అన్నారు. మరోవైపు నగరంలో తాము అభివృద్ధి చేస్తుంటే బీజేపీ మాత్రం అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నదని మండిపడ్డారు. ఎంపీగా గెలిచిన బండి సంజయ్ ఈ నాలుగున్నరేండ్లలో ఏ రోజైనా కనిపించాడా? అని ప్రశ్నించారు. నగరాభివృద్ధి కోసం ఒక్క రూపాయి కూడా తీసుకువచ్చారా? అని నిలదీశారు. అలాంటి వ్యక్తి ఇప్పుడు ఎమ్మెల్యేగా పోటీ చేస్తే ఓటు వేద్దామా? అని ప్రశ్నించారు. దీనివల్ల నగరంలో అభివృద్ధి మరింత ముందుకు సాగుతుందా? ఆలోచించాలని కోరారు. నగరంలో ప్రతి ఇంటికీ రోజూ మంచినీళ్లు సరఫరా అవుతున్నాయని, రాత్రిళ్లు వీధిదీపాల వెలుగుల్లో నగరం జిగేల్‌మంటుందని అన్నారు. ఈ అభివృద్ధి మరింత ముందుకు సాగాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాల్సిన అవసరం ఉన్నదని ఆయన కోరారు. కాంగ్రెస్, బీజేపీ మాటలు నమ్మి వారిని గెలిపిస్తే ఇప్పుడు వస్తున్న కరెంటు రాకుండా పోతుందని, మళ్లీ తాగునీటి కోసం తిప్పలు పడే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## • మంత్రి కొప్పుల సమక్షంలో భారీగా చేరికలు



ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీఆర్ఎస్‌లోకి చేరికలు కొనసాగుతున్నాయి. తాజాగా పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రానికి చెందిన ఇద్దరు ఎన్ఆర్ఐలు ద్యాగేటి ఉదయ్‌కుమార్ యాదవ్, పూస్కూరు పవన్ కుమార్‌రావు.. బుధవారం ధర్మారంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో గులాబీ పార్టీలో చేరారు. మంత్రి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే బీజేపీ యూత్ నేత పెరుమాండ్ల ప్రసాద్ (లడ్డూ), ఎన్ఆర్ఐలు మద్దతుదారులతో భారీ ర్యాలీ నిర్వహించి గౌతమ బుద్ధ ఫంక్షన్ హాలులో బీఆర్ఎస్‌లో చేరారు. –ధర్మారం

# విద్యారంగం 'మహా' అధ్వానం

- జాతీయ విద్యా విధానం కాగితాలకే పరిమితం
- మహారాష్ట్రలో 28 శాతం ప్రభుత్వ బడులకే ఇంటర్నెట్
- సగం కంటే తక్కువ స్కూళ్లలోనే కంప్యూటర్లు
- 50,468 స్కూళ్లకు తాత్కాలిక విద్యుత్తు కనెక్షన్లే దిక్కు
- 5,104 పాఠశాలలకు విద్యుత్తు కనెక్షన్లే లేని వైనం
- కేంద్ర ప్రభుత్వ నివేదిక వెల్లడి

ముంబై, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ): అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నామంటూ కోట్ల రూపాయలతో ప్రకటనలు గుప్పిస్తున్న మహారాష్ట్ర ప్రభుత్వం.. విద్యా విధానంలో మాత్రం దారుణంగా వెనుకబడింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఆ రాష్ట్రంలో అమలు చేయాల్సిన నూతన జాతీయ విద్యావిధానం కేవలం కాగితాలకే పరిమితమైనట్టు కేంద్ర విద్యాశాఖ నివేదిక వెల్లడించింది. ఆ నివేదిక ప్రకారం మహారాష్ట్రలోని మొత్తం 65,639 ప్రభుత్వ పాఠశాలలకు గాను కేవలం 18,540 స్కూళ్లలో ఇంటర్నెట్ సదుపాయం, 4,867 పాఠశాలల్లో మాత్రమే స్మార్ట్‌క్లాస్ రూం సౌకర్యం ఉన్నది. ప్రభుత్వ ఆర్థిక సహాయంతో నడుస్తున్న పాఠశాలల్లో కేవలం 5.5 శాతం స్కూళ్లలో మాత్రమే డిజిటల్ లైబ్రరీలు ఉన్నాయి. విద్యా బోధనకు మొబైల్ ఫోన్లను వినియోగిస్తున్న పాఠశాలలు 36,493 మాత్రమే. సగం కంటే ఎక్కువ పాఠశాలల్లో కంప్యూటర్లను వినియోగించడం లేదు. మొత్తం ప్రభుత్వ పాఠశాలల్లో 50,468 స్కూళ్లు తాత్కాలిక విద్యుత్తు కనెక్షన్లతోనే నెట్టుకొస్తుండగా.. 5,104 పాఠశాలలకు అసలు విద్యుత్తు కనెక్షన్లే లేవు. దీంతో డిసెంబర్ 1 నుంచి ఆన్‌లైన్ చాట్‌బాట్ ద్వారా విద్యార్థుల హాజరును నమోదు చేయాలన్న ఆదేశాలను ఎలా అమలు చేయాలో తెలియక ఆయా పాఠశాలల విద్యా కమిటీలు తలపట్టుకుంటున్నాయి.

## ఐఏఎస్, ఐపీఎస్‌ల కేటాయింపు వివాదంపై 20 నుంచి విచారణ : హైకోర్టు

హైదరాబాద్, నవంబర్ 15, నమస్తే తెలంగాణ : ఆలిండియా సర్వీసు అధికారుల (ఐఏఎస్, ఐపీఎస్ ) కేటాయింపు వివాద వ్యాజ్యాలపై ఈ నెల 20 నుంచి రోజు వారీ విచారణ చేపడతామని హైకోర్టు ప్రకటించింది. తాజాగా ఆయా అధికారులు కేంద్రప్రభుత్వానికి వినతి పత్రం సమర్పిస్తే దానిని కేంద్రం ఎందుకు పరిశీలన చేయరాదని అభిప్రాయపడింది. డీజీపీతోపాటు 12 మంది ఆలిండియా సర్వీసు అధికారుల కేటాయింపుల వివాదాన్ని జస్టిస్ అభినంద్‌కుమార్ షావిలి, జస్టిస్ అనిల్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం బుధవారం విచారించింది. ప్రత్యూష్ కుమార్ సిన్హా కమిటీ సిఫారసులు చెల్లవని క్యాట్ 2017లో ఇచ్చిన ఉత్తర్వులను కేంద్రం హైకోర్టులో సవాల్ చేసింది. సోమేశ్ కుమార్ ఏపీ క్యాడర్ అధికారేనని హైకోర్టు ఇచ్చిన తీర్పు డీజీపీ, ఇతర అధికారులకు వర్తిస్తుందని కేంద్రం వాదిస్తున్నది. రాష్ట్ర విభజన సందర్భంగా 637 ఆలిండియా అధికారుల కేటాయింపు జరగ్గా, ఇందులో 16 మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు క్యాట్‌లో సవాల్ చేసి ఉత్తర్వులు పొందిన విషయం తెలిసిందే.

## గాజా దవాఖానపై ఇజ్రాయెల్ దాడులు

ఖాన్‌యూనిస్, నవంబర్ 15: గాజాలోని అత్యంత పెద్ద దవాఖాన అయిన షిఫా దవాఖానలో ఇజ్రాయెల్ బలగాలు అడుగుపెట్టాయి. ఈ దవాఖానలో చిన్న పిల్లలతో సహా వందల మంది రోగులు ఉన్నారు. హమాస్ ఉగ్రవాదుల చేతిలో బందీలుగా ఉన్న ఇజ్రాయెల్ పౌరుల కోసం దవాఖానలో తనిఖీలు చేసినట్టు సైనికులు చెప్తున్నారు. కానీ ఈ దవాఖానలో హమాస్ ఉగ్రవాదులు ఉన్నట్టు అనుమానంతోనే తనిఖీలు చేపట్టినట్టు తెలుస్తున్నది. మరోవైపు అంధకారంలో ఆహారం లేక నలిగిపోతున్న గాజా ప్రజలకు విడతల వారీగా సాయాన్ని అందజేయడానికి ఇజ్రాయెల్ అంగీకరించింది. ఐక్యరాజ్యసమితి ద్వారానే పరిమిత స్థాయిలో ఈ సాయాన్ని కొనసాగించాలని సూచించింది. ఇంకోవైపు గాజాపై పట్టు సాధించే దిశగా ఇజ్రాయెల్ సైనికులు అడుగులు వేస్తున్నారు. ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఇతర భవనాలను తమ ఆధీనంలోకి తీసుకుంటున్నారు.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | | | | | | No.10288 of2021 on 17.03.2022 and criminal Appeal No. 156/2015 on the file of Hon'ble II Additional District & Sessions Court at Sangareddy, Appeal was closed on 13.04.2022 basing on the Hon'ble High Court of Telangana Quash orders in Criminal petition No.10288 of 2021 dated: 17.03.2022. Aggrieved by the same some third party without any right or interest had filed a special leave petition (Crl) Dairy No: 19907 of 2023 on the file of Hon'ble supreme Court of India and the same has been dismissed by the Hon'ble supreme Court on 31.10.2023 |
| 15 | 43-MEDCHAL | CH. MALLA REDDY | 973/2022, PS:Dundigal, Dundigal Hon'ble VIII Metropolitan Magistrate, Medchal | 342,353,201, 203,504,506, 379 r/w 34IPC Allegation in the complaint was wrongful confinement, Assult, False Information Insult, Criminal Intimidatation & theft. | -Nil- | -Nil- |
| 16 | 45-QUTUBULLAPUR | KUNA PANDU VIVEK ANAND | 1) Cr.No: 850/2020 Pet Basheerabad Police Station CC No:30/22 IX Additional Metropolitan Magistrate Medchal<br>2) FIR No: 328/2023 Suraram Police Station, Suraram VIII Additional Metropolitan Magistrate Aithvelly, Medchal | Sec.U/s 324, 506, 504 (r/w) 34 of IPC Dispute during elections<br>Sec.323, 504 of IPC Dispute during Media Debate | -Nil- | -Nil- |
| 17 | 49-LAL BAHADUR NAGAR | DEVI REDDY SUDHIR REDDY | STC No.7026 of 2022 before Judicial Magistrate No.VI, Madurai | C.R.P.C. Sec.200 I.P.C. Sec.499,500 Defamation | -Nil- | -Nil- |
| 18 | 50-MAHESHWARAM | PATLOLLA SABITHA INDRA REDDY | 1) RC 19(A)/2011-CBI/ HYD, CbI ACB, Hyderabad, Kendriya Sadan, Koti Hyderabad CC No: 26/2013 Principal Judge for CBI Cases Hyderabad<br>2) ECIR No. 09/HZO/2011 S.C.No.02 of 2018 Principal Special Judge for TRAIL of CBI cases-cum-Special Court under the prevention of money laundering Act-2002 at Nampally, Hyderabad.<br>3)RC.19(A)/2011-CBI-HYD, CBI, ACB Hyderabad, Kendriya Sadan, Koti, Hyderabad. CC.No:27/2013 Principal Judge for CBI Cases, Hyderabad<br>4)RC.19(A)/2011-CBI-HYD, CBI, ACB, Hyderabad, Kendriya Sadan, Koti, Hyderabad CC.No:12/2013 Principal Judge for CBI Cases, Hyderabad<br>5) RC.17(A)/ 2009-CBI/ HYD,CBI,ACB, Hyderabad, Kendriya Sadan, Koti, Hyderabad. CC 01/2012, Principal Judge for CBI Cases, Hyderabad | U/s 120-B r/w 420 of IPC and Sec.13(2) r/w 13(1)(d) of P.C.Act, 1988, Criminal conspiracy, cheating, Criminal misconduct by a public servant<br>ED-U/ 4 r/w 3 of PMLA 2002. Money laundering.<br>120-B ,420, 409 of IPC and Sec.13(2) r/w 13(1) (c) & (d) of P.C.Act,1988 Criminal conspiracy, Cheating Criminal misconduct by a public servant<br>120-B r/w 420, 420, and Sec.13(2) r/w 13(1)(c) & (d) of PC Act,1988 Criminal conspiracy, cheating criminal misconduct by a public servant<br>120-B r/w 409, of IPC and Sec.13(2) r/w 13(1) & (d) of PC Act-1988. Criminal Conspiracy, Criminal misconduct by a public servant | -Nil- | -Nil- |
| 19 | 51 RAJENDRA NAGAR | TOLKANTI PRAKASH GOUD | FIR No:67/2010 of Dharmabad Police Station, Nanded District, Maharastra State RCC No. 45/2023 Dharmabad Court Nanded District Maharastra | Sec.353,324,323,336,337,504,506,109 r/w 34 IPC Accused persons who are in MCR when the police persons requested them to boarding police vehicles for shifting them to Central Jail, Aurangabad all accused with common intention abused in filty language. | -Nil- | -Nil- |
| 20 | 53-CHEVELLA (SC) | KALE YADAIAH | Crime No. 46/2010-PS Two Town thirumala, Chittoor District CC.No: 2297/22 IV Addl.JMFC Chittoor | Under Section 408, 419, 420, 120(B) of Indian Penal Code. R/w 34 IPC<br>Allegation of Misappropriation Aarjitha Seva Tickets in Thirumala Tirupati Devasthanams, Thirupati, Chitoor District | -Nil- | -Nil- |
| 21 | 56-TANDUR | ROHITH REDDY @ ROHITH PANJUGULA | 1) CC No: 281/2022 Special Judicial Magistrate of First Class for Excise at Hyderabad<br>2) CC.No:83 of 2021 (previsouly CC | Section 188 of IPC Deliberate disobedience of an order that is duly promulgated by a public servant empowered by law to do.<br>Section 138 of Negotiable Instruction Act | -Nil- | -Nil- |